

అంబరాన్నంటిన దసరా సంబరాలు

- పలుచోట్ల రావణ దహనాలు
- జమ్మి, ఆయుధ పూజలు
- విందులు, వినోదాలు

దసరా వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పలు ఆలయాలను సందర్శించారు. అనంతరం జమ్మి పూజలో పాల్గొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలుచోట్ల రాంలీల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాంలీల కార్యక్రమాన్ని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందంగా గడిపారు. పలు ఆలయాలు, దుర్గ మండపాల వద్ద వాహన పూజలు నిర్వహించారు.



దుర్గామాత ఆలయంలో పూజలు చేస్తున్న వివేక్ వెంకటస్వామి దంపతులు



వెంకటేశ్వరుని పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే దంపతులు



మందమర్రి దుర్గామాత వద్ద మహిళలు



గుడిపేట బెటాలియన్‌లో శమీ పూజలు చేస్తున్న అధికారులు



గూడెం సత్యనారాయణస్వామి దేవస్థానంలో

నస్పూర్, అక్టోబరు 13: దసరా సంబరాలు ఆనందోత్సాహాల మధ్య శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా సంబరాలను కుటుంబ సభ్యులతో నిర్వహించారు. పండగ సందర్భంగా మద్యం, మాంసం విందులో ప్రజలు నిమగ్నమయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన జమ్మి పూజలో పాల్గొన్నారు. జమ్మిఆకు తీసుకువచ్చి పెద్దలు, చిన్నలు ఒకరికొకరు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజా చేశారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణం, మండలంలో దసరా పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. నూతన వస్త్రాలను ధరించి జమ్మి చెట్టు వద్దకు వెళ్లి పూజలు చేశారు. జమ్మి ఆకులను ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలో, గ్రామాల్లో రావణాసురుని బొమ్మలను దహనం చేశారు.

మందమర్రి టౌన్: పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో దసరా సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు, జీఎం దేవేందర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సభ్యుల పేరిట అర్చనలు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అనంతచార్యులు పసుపు కుంకుమలతోపాటు గాజులు, పూలు, పండ్లు అందజేశారు. ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ 52 సంవత్సరాలుగా ఆలయంలో దుర్గా మాత ప్రతిష్ట చేయడం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడడం గొప్ప విషయమన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో పల్లకి సేవ నిర్వహించారు. ఎమ్మెల్యే పల్లకి మోశారు. సింగరేణి పాఠశాల మైదానం వరకు తీసుకెళ్లారు. పల్లకి సేవకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య, నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, నాయకులు సొత్కు సుదర్శన్, గుడ్ల రమేష్, ఉపేందర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతులకు నాయకులు అలా య్‌బలాయ్ తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్ద పండుగ దసరా అని తెలిపారు. ఈ పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. వెంకటేశ్వర, ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు సాయిబాబా ఆలయం వద్ద జమ్మి పూజలు నిర్వహించారు. జమ్మితీసుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ దంపతులు పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు వెంకటేశ్వర ఆలయం వద్ద భక్తులు వాహన పూజలు చేశారు.

కోటపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించగా సాయంత్రం శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భైస ప్రభాకర్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ నాయకులు కొట్టె నారాయణ ఆధ్వర్యంలో శమీ వృక్షానికి పూజలు నిర్వహించగా శెట్‌పల్లిలో సూరం సందీపరెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. జమ్మిఆకులను ఒకరికి ఒకరు ఇచ్చుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శమీపూజలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు



పూజలు చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 13 : పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో జరిగిన శమీపూజా కార్యక్రమంలో కలెక్టర్ కుమార్‌దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, డీసీపీ ఎ.భాస్కర్ దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ శమీ పూజ నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పండుగను ప్రజలంతా ప్రశాంత వాతావరణంగా జరుపుకోవాలని, అందరికి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.



బెల్లంపల్లిలో రావణ దహనం చేయడానికి బాణం వేస్తున్న ఎమ్మెల్యే వినోద్

హాజీపూర్: మండలంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు గ్రామాల్లోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి జమ్మి ఆకులను ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గుడిపేటలోని 13 బెటాలియన్‌లో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు ఆధ్వర్యంలో ఆయుధ పూజ, వాహనాలకు పూజ నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గామాత శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. సాయంత్రం శమీపూజ చేసి రావణ దహన కార్యక్రమం నిర్వహించారు.

బెల్లంపల్లిరూరల్: మండలంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం జమ్మి చెట్టుకు పూజలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కాసిపేట: కాసిపేట, దేవాపూర్, మల్కేపల్లి, ధర్మారావుపేట, ముత్యంపల్లిలో దసరా పండగ వేడుకలు జరిగాయి. జమ్మి ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వేమనపల్లి: మండలంలో దసరా వేడుకలను ప్రజలు నిర్వహించారు. ఉదయం పలు ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి జమ్మి చెట్టుకు పూజలు చేసి జమ్మి ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బెల్లంపల్లి: పట్టణంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తిలక్ మైదానంలో రావణదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైభవంగా దసరా ఉత్సవాలను నిర్వహించిన హిందూ ఉత్సవ సమితి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతీ పనిలో ప్రజలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే విల్లుతో బాణం వేసి రావణ బొమ్మను దహనం చేశారు. ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు. రావణ దహన కార్యక్రమానికి వేల మంది ప్రజలు హాజరయ్యారు.

దండేపల్లి: విజయదశమి పర్వ దినాన్ని ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. దసరా పండుగల్లో భాగంగా ప్రజలు పాలపిట్టను చూసిన అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఇళ్లలో ప్రజలు పూజలతో పాటు వారి వారి వాహనలకు ఆయుధ పూజలు చేశారు. ఎస్సై ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

గూడెం సత్యనారాయణ స్వామి, సాయిబాబా, అయ్యప్ప స్వామి మందిరంలో శమీ పూజలను వైభవంగా నిర్వహించారు. గోవర్ధన రఘుస్వామి, సంపత్‌స్వామి, దుద్దిళ్ళ నారాయణశర్మ, చక్రవర్తుల పురుషోత్తమచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వాహన పూజలు చేయించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్సై ఉదయ్ కిరణ్ ఆయుధ పూజ నిర్వహించారు. పోలీసు వాహనాలకు పూజలుచేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మందమర్రిరూరల్: మండల వ్యాప్తంగా దసరా పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. చిర్రకుంటలో కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల కొమురయ్య, గందె రాంచందర్‌లు శమీ వృక్షానికి పూజలు చేశారు. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

భీమారం: మండలంలో దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కోదండరామాలయం బాణసంచా పేల్చగా ప్రజలు పెద్ద సంఖ్యలో వీక్షించారు. ఆవడం క్రాస్ రోడ్డు వద్ద ఐబీ యూత్ ఆధ్వర్యంలో రావణ దహనకార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శమీ వృక్షాలకు పూజలు చేశారు. శమీ ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జన్నారం : మండలంలో దసరా పండగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. మాంసం, మద్యం దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరి కొనుగోలు చేశారు. సాయంత్రం అన్ని గ్రామాల్లో శమీ పూజలు నిర్వహించి శమీ ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ పొనకల్‌లో శమీ పూజలో పాల్గొని పూజలు చేశారు. దుర్గామాత శోభాయాత్ర నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్ : మంచిర్యాల పట్టణంలో దసరా వేడుకలు వైభవంగా నిర్వహించారు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతను ప్రతిష్ఠించిన ప్రధాన కూడళ్ళ, దేవాలయాల్లో నవరాత్రుల ముగింపు సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. శోభాయాత్ర నిర్వహించారు. విశ్వనాథ ఆలయంలో సర్వజననీ దుర్గామాత సంఘం ఆధ్వర్యంలో గోదావరి వద్ద గల గౌతమేశ్వరి స్వామి ఆలయం వరకు శోభాయాత్రను నిర్వహించారు. శమీ పూజ నిర్వహించి వేద పండితులు భక్తులకు ఆశీస్సులు అందించారు.

గర్మిళ్ల: హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హమాలీవాడ కట్ట పోచమ్మ ఆలయం వద్ద విజయదశమి పూజలను ఘనంగా నిర్వహించారు. శమీవృక్షానికి పూజలు చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పర్వతాల నర్సయ్య, బాపూజీ, కర్ణకంటి రవీందర్, శ్రీనివాస్, మల్లేష్, సంఘర్ష శర్మ, సందేశ్‌గుప్తా, శంకర్, సంజీవ్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు హాజరైన జడ్జి

మందమర్రి టౌన్: పట్టణంలోని సింగరేణి మైదానంలో నిర్వహించిన రాంలీల దసరా ఉత్సవాలకు బురదగూడెంకు చెందిన కరీంనగర్ ఫస్ట్‌క్లాస్ జడ్జి సామర్ల ప్రీతి హాజరయ్యారు.

అందరికీ విజయాలు చేకూరాలి

- రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్



పూజలు చేస్తున్న సీపీ

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 13 : విజయదశమి సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి విజయం చేకూరాలని సీపీ ఎం.శ్రీనివాస్ అన్నారు. విజయదశమి సందర్భంగా కమిషనరేట్‌లో ఆయుధ, వాహన పూజ నిర్వహించారు. సీపీ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయ దశమి పండుగను జరుపుకుంటారని అన్నారు. సమాజంలో చెడును పారదోలేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, అడీషనల్ డీసీపీ సి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌లో: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ బన్సీలాల్ ఆయుధపూజ నిర్వహించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని వాహనాల పూజను నిర్వహించారు. ఎస్సైలు సనత్‌కుమార్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దసరా జోష్..!



- పెరిగిన మద్యం విక్రయాలు
- జిల్లాలో రూ.8.87 కోట్ల అమ్మకాలు
- వస్త్ర వ్యాపారులదీ అదే పరిస్థితి
- లాభాల వాటాతో జోరందుకున్న కొనుగోళ్లు

మంచిర్యాల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): దసరా పండగ వ్యాపారం జిల్లాలో జోరుగా సాగింది. గతేడాదితో పోల్చితే మద్యం, ఇతర వ్యాపారాల్లో విక్రయాలు పెరిగాయి. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో ఈనెల 10, 11 తేదీల్లో రూ.8.87 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. నాలుగు సర్కిళ్ల పరిధిలో మొత్తం 8398 కేసుల లిక్కర్ అమ్మకాలు నమోదు కాగా, 14096 కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి.

పెరిగిన మద్యం అమ్మకాలు

దసరా పండుగ పురస్కరించుకొని ఏ వ్యాపారం ఎలా ఉన్నా మద్యం అమ్మకాలు మాత్రం విపరీతంగా జరుగుతాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి అమ్మకాలు పెరిగాయి. 2023లో దసరా సమయంలో రూ.7.60 కోట్లు ఆదాయం సమకూరగా ఈయేడు రూ.1.21 కోట్ల అమ్మకాలు అధికంగా నమోదయ్యాయి. ఈ సంవత్సరం దసరా శనివారం రావడంతో మద్యం అమ్మకాలు కొంతమేర తగ్గుతాయనే ప్రచారం జరిగింది. అయితే శనివారం మద్యం, మాంసం ముట్టని వారు శుక్ర, ఆదివారాల్లో దసరాను జరుపుకున్నారు. ఇందుకు ముందుగానే మద్యం కొనుగోళ్లు చేయడంతో అమ్మకాలు పెరిగాయి.

కళకళలాడిన వస్త్ర దుకాణాలు

దసరా పండుగను పురస్కరించుకొని వస్త్ర, రెడిమేడ్ దుకాణాలు ఈ సంవత్సరం కళకళలాడాయి. జిల్లా వ్యాప్తంగా రూ.50 కోట్లమేర వ్యాపారం జరిగినట్లు అంచనా. గతేడాదితో పోలిస్తే వస్త్ర దుకాణాల్లో విక్రయాలు పెరిగాయి. దసరా పండుగ నేపథ్యంలో షాపింగ్ మాల్‌లు, షోరూంలలో ప్రజల ఆసక్తికి అనుగుణంగా పెద్ద మొత్తలో స్టాకు ఉంచగా, ఊహించిన దానికంటే రెట్టింపు అమ్మకాలు నమోదైనట్లు తెలుస్తోంది. మరోవైపు మాంసం అమ్మకాలు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.2 కోట్ల విలువగల చికెన్, మటన్ విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది.

లాభాల బోనస్ జమ చేయడంతో

సింగరేణి కార్మికులకు యాజమాన్యం లాభాల బోనస్ అందజేయడంతో ఈ సంవత్సరం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. లాభాల బోనస్ 33శాతం చెల్లించనున్నట్లు గత నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో కార్మికులు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ప్రకటించిన విధంగా లాభాల వాటా ఒక్కో కార్మికునికి సగటున రూ.3 లక్షల మేర నగదు చేతికి అందడంతో దసరా కొనుగోళ్లపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి 1వ తేదీన ఉద్యోగులకు వేతనాలు విడుదల చేస్తోంది. దీంతో దసరావేళ నగదు చేతికి అందడంతో ఉద్యోగులు సైతం పండుగను ఘనంగా జరుపుకున్నారు. మొత్తంగా ఈ ఏడాది ప్రజలను దసరా పండుగను ఘనంగా జరుపుకోగా, వ్యాపారంలోనూ వృద్ధి కనిపించడంతో సర్వత్రా ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతున్నారు.

ఘనంగా దుర్గామాతల నిమజ్జనం



సీసీసీ కార్నర్ వద్ద దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర, నృత్యాలు చేస్తున్న భక్తులు

నస్పూర్, అక్టోబరు 13: దసరా ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాలను ఆదివారం నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. రథాలను అలంకరించి వాడవాడల అమ్మవారి పాటలతో డప్పు చప్పుళ్ళు, మహిళ భక్తుల కోలాటాలు, యువకుల, చిన్నారుల కేరింతల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. కుంకుమ చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ సాగింది. మహిళలు మంగళహారతులతో దుర్గామాత మాతాను దర్శించి చల్లంగా చూడమని కోరుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ప్రతిమలను వాడల్లో ఊరేగింపులు నిర్వహించి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మందమర్రిరూరల్: నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాతకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆదిల్‌పేట, బ్రహ్మంగారి ఆలయంలో పూజారీ కుష కుమారచారి ఆధ్వర్యంలో పూజలు చేశారు. దుర్గామాత భాయాత్ర నిర్వహించి గోదావరిలో నిమజ్జనం చేశారు.

కాసిపేట: నవరాత్రులు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమగూడెం, కాసిపేట, మల్కేపల్లి, దేవాపూర్‌లలో దుర్గామాతకు పూజలు చేసి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం దుర్గామాత విగ్రహాన్ని ప్రాజెక్టుల్లో నిమజ్జనం చేశారు.

మందమర్రి టౌన్: వెంకటేశ్వర, సాయిబాబా ఆలయాలతో పాటు సీతారామ ఆలయం వద్ద నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను మంచిర్యాలలోని గోదావరికి నిమజ్జనానికి తరలించారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తి కావడంతో చివరి రోజు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని వాహనాల్లో ఎక్కించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళలు కోలాట నృత్యాలు చేశారు. సీఐ, ఎస్సైలు స్థానిక రాష్ట్రీయ రహదారి వద్ద పెట్రోలింగ్‌తోపాటు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.

కోటపల్లి: తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని ఆదివారం శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ప్రత్యేక భజనలు, డీజే నృత్యాల మధ్య మంగళహారతులతో తరలివచ్చి శోభాయాత్ర చేపట్టారు. అనంతరం దుర్గాదేవిని నిమజ్జనం చేశారు.



కాసిపేటలో శోభాయాత్ర



కోటపల్లిలో దుర్గాదేవి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో

సింగరేణి కార్మికుడు మృతి

బెల్లంపల్లి, అక్టోబరు 13 : పట్టణంలోని కాల్‌టెక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని సింగరేణి కార్మికుడు కానిశెట్టి కిరణ్‌కుమార్(42) మృతి చెందాడు. టూ టౌన్ ఎస్‌ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ చెందిన సింగరేణి కార్మికుడు కిరణ్‌కుమార్ బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలోని స్నేహితుడి ఇంట్లో శుభకార్యానికి వచ్చాడు. రాత్రి తిరిగి స్వగ్రామం రామకృష్ణాపూర్ బైక్‌పై వెళ్తుండగా కాల్‌టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న విద్యుత్ స్తంభాన్ని అదుపు తప్పి వేగంగా ఢీకొట్టాడు. బైక్‌పై నుంచి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పనులకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

చెన్నూరు, అక్టోబరు 13 : కిష్టంపేట గ్రామంలో శనివారం సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి జరగలేదన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు భైరి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహదాతలకు సన్మానం

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 13: చాకెపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ దాతలు గుజ్జ మమత సతీష్ దంపతులను ఆదివారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా 9 రోజులు గ్రామంలో ప్రత్యేక పూజలు చేయించడంలో దంపతులు చేసిన కృషిని అభినందించారు. మాజీ ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు

కోటపల్లి, అక్టోబరు 13: బొప్పారం గ్రామంలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్యాంసుందర్‌లు ప్రారంభించారు. కొన్ని రోజులుగా సభ్యత్వ నమోదు కొనసాగుతుందని, మండలంలోని మల్లంపేట, బొప్పారం గ్రామాల్లో ప్రారంభించినట్లు వారు తెలిపారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ నాయకులు కొడిపె మహేష్, శశిపాల్, శ్రీనివాస్, అమృత పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో చోటు



మాసాడి శ్రీరాములు

తాండూర్, అక్టోబరు 13: పీఆర్‌టీయూ(టీఎస్) రాష్ట్ర అసోసియేట్‌అధ్యక్షుడిగా బోయపల్లి గ్రామానికి చెందిన మాసాడి శ్రీరాములు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా జయప్రద, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా యం.ప్రదీప్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు ఎన్నికైనందుకు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మధుసూధన్ హర్షం వ్యక్తం చేశారు.

రూ.500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి



మందమర్రి రాంలీల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, హాజరైన ప్రజలు

మందమర్రి టౌన్, అక్టోబరు 13: చెన్నూరు నియోజకవర్గంలో రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాంలీల కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయూత అందిస్తుందని, శ్రీరామరక్షగా పని చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. వంద కోట్లతో సురక్షిత తాగు నీటి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతతో పరిసర ప్రాంతాల అభివృద్ధికి డీఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందన్నారు. వేలాదిగా తరలివచ్చిన కార్మిక, కార్మికేతర కుటుంబాలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జీఎం దేవేందర్ మాట్లాడుతూ కార్మిక, కార్మికేతర కుటుంబాల ఆహ్లాదం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, దీనికి కార్మిక సంఘాల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం రాంలీల కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, జీఎం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ అధ్యక్షత వహించారు. బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ సెక్రెటరీలు మల్లేష్, అక్బర్ అలీ, సుదర్శన్, కంది శ్రీనివాస్, దినేష్, గాండ్ల సంపత్, బండి సదానందం యాదవ్ పాల్గొన్నారు. జాతీయ కళాకారుడు అంతడుపుల నాగరాజు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అలరించాయి.

సింగరేణిలో కార్మికుల సంక్షేమానికి యూనియన్ కట్టుబడి పని చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని బ్రాంచి సెక్రెటరీ సత్యనారాయణ, సుదర్శన్‌లు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ యాజమాన్యం మెరుగైన ఏర్పాట్లు చేసిందని, కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున తరలి వచ్చాయన్నారు.



కళాకారుల నృత్య ప్రదర్శన

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లిరూరల్, అక్టోబరు 13 : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ లెక్చరర్ పోస్టులకు అర్హులైన వారు ఈ నెల 16లోగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు ఉండాలని, పీహెచ్‌డీ, నెట్, లేదా స్లెట్ అర్హత కలిగి ఉండాలన్నారు.

క్రికెట్ విజేత సోమగూడెం



కాసిపేట, అక్టోబరు 13 : లక్ష్మణ్ స్మారక క్రికెట్ టోర్నీలో సోమగూడెం జట్టు విజేతగా నిలిచింది. వారం రోజుల పాటు మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో 10 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం ధర్మారావుపేట, సోమగూడెం జట్లు తలపడగా సోమగూడెం జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు రూ.15 వేల నగదు, ట్రోఫీ అందించారు. రన్నర్ జట్టు ధర్మారావుపేటకు చెందిన రూ.7500, నగదు ట్రోఫీ అందించారు. నిర్వాహకులు బోయిని తిరుపతి యాదవ్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు

మందమర్రిరూరల్, అక్టోబరు 13: మండలంలోని పొన్నారం గ్రామంలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. యేటా దసరా రోజు బతుకమ్మ ఆడడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్థుడు ఈద లింగయ్య తెలిపారు.

● బాలమ్మ బలగం



నెన్నెల, అక్టోబరు 13: గాండ్ల బాలమ్మ అంటే నెన్నెల ప్రాంతంలో తెలియని వారుండరు. 102 సంవత్సరాలు బతికి రెండేళ్ల కిందట తనువు చాలించింది. ఆమెకు ఒక కూతురు 75 ఏళ్ల మొండక్క ఉంది. బాలమ్మ లేక పోయినా ప్రతి సంవత్సరం లాగా పండుగకు బలగమంతా ఒక్క చోటికి చేరారు. మొండక్కకు ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్ల ఉన్నారు. వారి కొడుకులు కూతుళ్లు, అల్లుళ్లు, మనుమలు, మనుమరాళ్లు, మునిమనుమలు ఇలా చిన్న పెద్ద కలిపి 30 మంది దసరా సందర్భంగా నెన్నెలకు వచ్చారు. సరదాగా పండుగ జరుపుకున్నారు. అందరిని ఓకే చోట, ఒకేసారి చూడటం ఆనందంగా ఉందని మొండక్క సంతోషం వ్యక్తం చేసింది.

గుండా మల్లేష్ సేవలు మరువలేనివి



గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీఐ నాయకులు

బెల్లంపల్లి, అక్టోబరు 13 : సీపీఐ నేత, మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం గుండ మల్లేష్ వర్ధంతిని నిర్వహించారు. గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచి ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలంటే ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ప్రమాదవశాత్తూ బెల్లంపల్లి మార్కెట్ అగ్నికి ఆహుతి అయినప్పుడు ఎమ్మెల్యేగా గుండా మల్లేష్ సొంత ఖర్చులతో నష్టపోయిన వ్యాపారులకు తిరిగి మార్కెట్ నిర్మించుకోవడానికి సహాయం అందించారన్నారు. కూరగాయల మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. నాయకులు మిట్టపల్లి వెంకటస్వామి, ఆడెపు రాజమౌళి, బొల్లం పూర్ణిమ, గుండ మల్లేష్ సతీమణి గుండా సరోజ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, శ్రీధర్, చంద్రమాణిక్యం, లక్ష్మీనారాయణ, రాజేశం పాల్గొన్నారు.

నిధులు తేవడంలో పోటీపడదాం: ఎమ్మెల్యే హరీష్‌బాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

పెంచికలపేట, అక్టోబరు 13: రాజకీయ, వ్యక్తిగత బేధాభిప్రాయాలు పక్కనపెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తేవడంలో పోటీపడదామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. శనివారం పెంచికలపేట-దహెగాం మధ్యగల పెద్దవాగుపై అదనపు వంతెననిర్మాణానికి ఎమ్మెల్సీ దండెవిఠల్‌తో కలిసి శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరి కృషివల్ల బ్రిడ్జి మంజూరు అయిందన్నారు. రూ.18కోట్లసీఆర్ఐఎఫ్ నిధులతో అదనపు వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే లగ్గాం నుంచి కల్వాడవరకు డబుల్‌రోడ్డు నిర్మాణం కూడా పూర్తిచేస్తామని హామీఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి యజ్ఞంలో అందరూ భాగస్వాములు అయినప్పుడే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రవాణావ్యవస్థ అత్యంత అదమస్థితిలో ఉందన్నారు. ముఖ్యంగా అటవీప్రాంత గ్రామాలపరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ దండెవిఠల్ మాట్లా డుతూ నియోజకవర్గ అభివృద్ధియజ్ఞంలో అందరం భాగస్వాములం అవుదామని అన్నారు. రాష్ట్రఅభివృద్ధికి కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లప్పుడు సుసపన్నంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎళ్లవేళలా కట్టుబడి ఉంటానని తనవంతుసహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మినారాయణ, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలి

● ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, అక్టోబరు 13: జిల్లాప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకొని, మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. శని వారం జిల్లాకేంద్రంలోని ఏఆర్‌హెడ్ క్వార్టర్స్‌లో దసరా పండుగను పురస్కరించుకుని ఆయుధ పూజ నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరాపండగ నిర్వహిం చుకుంటామని, ఎప్పటికైనా మంచిమార్గమే విజయానికిసోపానం అవుతుందన్నారు. జిల్లా ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్, ఆర్ఐపెద్దన్న,అంజన్న,ఆర్ఎస్సైలు, పోలీసులుపాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ సభ్యుల బైక్ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు

కాగజ్‌నగర్, అక్టోబరు 13: కాగజ్‌నగర్‌లో ఆదివారం లారీ అసోసియేషన్ సభ్యులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఎస్పీఎం యాజమాన్యం తమ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం తప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదం

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, అక్టోబరు 13: సీఎం రేవంత్‌రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేయటం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం తన నివాసంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత భాష మారింది..? మనిషి మారిండు..? అంటూ అవహేళనగా మాట్లాడటం దారుణమన్నారు. తాను ఎన్నటికీ మారలేదన్నారు. సమీకృత గురుకులాలను తాను వ్యతిరేకిస్తున్నానన్నారు. ఇప్పుడున్న గురుకులాలన్నీ కూడా సమీకృతంగానే ఉన్నాయని అన్నారు. ఈ గురుకులాల్లో అన్ని కులాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ప్రస్తుతం సమీకృతగురుకులాల నిర్మించేందుకు ప్రతిపాదనలు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పుడున్న గురుకులాలకు మరిన్ని వసతులు కల్పిస్తే సరిపోతుందని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటమే తనలక్ష్యమని పేర్కొన్నారు. తనపై తప్పుడుఆరోపణలు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అశోక విజయదశమి

పెంచికలపేట, అక్టోబరు 13: మండల కేంద్రంలో అశోక విజయదశమి సందర్భంగా శనివారం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ దండె విఠల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

తిర్యాణి, అక్టోబరు 13: తిర్యాణి పోలీసు స్టేషన్ పరిధిలోని మంగి కోలాంగూడకు చెందిన రాజుబాయి(43) ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మాధవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాజుబాయి భర్త రెండు సంవత్సరాల క్రితం చనిపోయాడు. అప్పటి నుంచి రాజుబాయి మనస్థాపానికి గురైంది. ఈ క్రమంలో ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ముగిసిన దసరా, సద్దుల బతుకమ్మ సంబరాలు



చింతలమానేపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చింతలమానేపల్లి, అక్టోబరు 13: మండలవ్యాప్తంగా శనివారం దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో ప్రజలు శమివృక్షానికి పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయ సమీపంలో రావణ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పలు గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మండలంలోని కర్జవెల్లి, చింతలమానేపల్లి, దిందా, గంగాపూర్, గూడెం గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి సాయంత్రం కూడళ్ల, ఆలయాల ప్రాంగణాల్లో ఒక్కచోట చేర్చి ఆడిపాడారు.

ఘనంగా ధమ్మచక్ర పరివర్తన్ దివస్



వాంకిడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉపాసకులు

వాంకిడి, అక్టోబర్ 13: మండలంలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో 68వ ధమ్మ చక్రపరివర్తన్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో పంచశీల్ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అంబేడ్కర్ యువజనసంఘం అధ్యక్షుడు జైరాం ఉప్రె, ప్రధానకార్యదర్శి సునీల్‌కుమార్ దుర్గె, ఉపాధ్యక్షుడు దుర్గం శ్యాంరావు, దుర్గం హంసరాజ్, విలాస్, నాయకులు, ఏవో మిలింద్‌కుమార్, బౌద్ధ ఉపాసకులు, రమాబాయి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నీ విజేత నిషానీ జట్టు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్

వాంకిడి, అక్టోబరు 13: దసరా, బతుకమ్మ పండుగలను పురస్కరించుకొని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిర్వహించిన కబడ్డీపోటీల్లో కెరమెరి మండలంలోని నిషాని జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో మొత్తం 36 జట్లు పాల్గొనగా నిషాని జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.16వేలు, తిర్యానిజట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.8వేలునగదు బహుమతితోపాటు షీల్డులను డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు మండలస్థాయిలోనే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎదగాలన్నారు. క్రీడాకారులకుఎల్లవేళలా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్, నాయకులు గుర్నులేనారాయణ, దుర్గం ప్రశాంత్, దాదాజీ, అనీల్, జేపీ సుధాకర్, జాబిరేగణేష్,విలాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కుమరం భీం

జిల్లా వార్తలు

8

సోమవారం 14 అక్టోబరు 2024

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాగజ్‌నగర్, అక్టోబరు 13: కాగజ్‌నగర్ సర్‌సిల్క్ జడ్పీ పాఠశాలలో 2007-008సంవత్సరానికి చెందిన ఎస్సెస్సీ విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు.



2007-2008బ్యాచ్ విద్యార్థులు

ఘనంగా దసరా వేడుకలు

● జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు ● అట్టహాసంగా శమీ పూజలు, రావణ దహనాలు ● ఊరేగింపుగా అమ్మవారి ప్రతిమల నిమజ్జనం



ఆసిఫాబాద్‌లో జమ్మి వృక్షానికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు



బెజ్జూరులో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు



దహెగాంలో..





ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లో రావణ దహనాలు

ఆసిఫాబాద్, అక్టోబరు 13: దసరా పండగ వేడుకలు జిల్లా వ్యాప్తంగా శనివారం అంబరాన్నంటేలా జరిగాయి. జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఆద్యంతం కనుల పండువగా సాగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఆలయ పూజారి శిరీష్ శర్మ నిర్వహించిన శమీవృక్ష పూజలో మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీఎంపీపీ బాలేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ వెంకన్న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవణలో రావణ దాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు వివేక్, వెంకన్న, రమేష్, రాజశేఖర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

కౌటాల వాసికి కారు..

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని శారద గణేష్ మండపం వద్ద నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో లక్కీడ్రా నిర్వహించారు. ఈ లక్కీడ్రాలో బంపర్ బహుమతిగా కారును పెట్టారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీజడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్ తదితరులు హాజరై లక్కీడ్రా కూపన్లను తీశాను. అందులో జిల్లాలోని కౌటాల మండల కేంద్రానికి చెందిన కుదురుపాక సురేష్(6180) కారు విజేతగా నిలిచారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక త్రిశూల్‌పహాడ్‌పై శమీ వృక్షం వద్ద ఎమ్మెల్యే హరీష్‌బాబు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై విజయం సాధించినందుకు దసరా పండుగ జరుపుకుంటారన్నారు. సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ దసరా పండుగను ఒకేచోట జరుపుకోవటం అభినందనీయమన్నారు. అనంతరం రావణసుర దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పీ మాజీఇన్‌చార్జీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కోనేరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ భక్తులకు ప్రసాదవితరణ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయాపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలో విజయదశమి పండుగను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని బాలాజీవేంకటేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కుటుంబ సమే తంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా ఆయురా రోగ్యాలతో ఉండాలన్నారు. అనంతరం ఒగ్గుడోలు కళాకారులతో నృత్యం చేశారు. ఆలయంవద్ద హిందూఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఆలయం నుంచి పలు వీధుల గుండా రథోత్స వం నిర్వహించారు. సాయంత్రం ఎల్లమ్మ ఆలయ వద్ద శమీపూజ నిర్వహించి రావణుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగశుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐ రమేష్, ఎస్సైలు కమలాకర్, మధుకర్ బందో బస్తు నిర్వహించారు.

వాంకిడి: దసరాపండుగను మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తమవాహనాలకు పూజలు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలు చేశారు. సాయంత్రం మండల కేంద్రానికి సమీపంలోగల జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరి కొకరు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బెజ్జూరు/దహెగాం/పెంచికలపేట/కౌటాల: మండలాల్లో శనివారం దసరా పండగను ఘనంగా జరుపు కున్నారు. దసరా సంద ర్భంగా ఆలయాల్లో శమీపూజ నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ఆసిఫాబాద్‌లో కారు డ్రా తీస్తున్న నిర్వాహకులు



సిర్పూర్(టి)లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్‌బాబు దంపతులు





కాగజ్‌నగర్‌లో మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కోనప్ప దంపతులు

దుర్గాదేవి ప్రతిమల నిమజ్జనం..

ఆసిఫాబాద్, అక్టోబరు 13: శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాలను ఆదివారం ఆసిఫాబాద్‌పట్టణంలోని పెద్దవాగులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆయామండపాల వారు విగ్రహాలను అందంగా అలంకరించి పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు నృత్యాలుచేశారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పెద్దవాగులో నిమజ్జనం చేశారు. శోభాయాత్రలో మాజీజడ్పీటీసీ అరిగెలనాగేశ్వర్‌రావు, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాలవిశ్వప్రసాద్‌రావు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి ఊరేగించారు. ఆయా కాలనీవాసులు నృత్యాలుచేశారు. అనంతరం విగ్రహాలను పెద్దవాగులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ రామానుజం గట్టి బందోబస్తు నిర్వహించారు.

కెరమెరి/బెజ్జూరు/వాంకిడి: మండలకేంద్రాలతోపాటు గ్రామాల్లో ఆదివారం దుర్గామాత విగ్రహాలను నిమజ్జనంచేశారు. అంతకు ముందు ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో అమ్మవార్లను భాజా భజంత్రీలు, డీజేచప్పుళ్లతో నృత్యాలుచేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం సమీప చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.



వాంకిడిలో శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న మహిళలు



కార్మిక సమస్యలను పట్టించుకోని గుర్తింపు సంఘం

● సమావేశాలు లేక కొరవడుతున్న రక్షణ

మందమర్రి టౌన్, అక్టోబర్ 13: సింగరేణిలో కార్మికసమస్యలపై గుర్తింపు సంఘం ఏఐటీయూసీకి పట్టింపు లేదని సీఐటీయూ బ్రాంచికార్యదర్శి ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన 9నెలలకు తమపోరాటం ఫలితంగా గుర్తింపుపత్రం వచ్చిందన్నారు. సమావేశాలు ఏర్పాటు చేయకుండా గుర్తింపు సంఘం చోద్యం చూస్తోందని, యాజమాన్యానికి అంటకాగుతుందని ఆరోపించారు. లాభాల వాటా విషయంలో గుర్తింపు సంఘం విఫలమైందన్నారు. కాసిపేట గనికి వెళ్లే రహదారి బాగు లేక విద్యుత్ దీపాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇన్ని సమస్యలు ఉన్నా గుర్తింపు సంఘం మాత్రం ఏరియా జీఎం కార్యాలయానికి వెళ్లి వారి పైరవీలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సమావేశాలు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో కార్మికులతో కలిసి ఆందోళన చేపడతామని తెలిపారు. గుర్తింపుసంఘం వైఫల్యాలను గేట్‌మీటింగ్ ద్వారా ఎండగడతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

గనులపై దసరా ఉత్సవాలు



పూజలో పాల్గొన్న జీఎం సంజీవరెడ్డి దంపతులు

శ్రీరాంపూర్, అక్టోబరు 13: శ్రీరాంపూర్‌ఏరియాలోని గనులు, విభాగాలపై ఉన్న మైసమ్మతల్లి ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రుల సందర్భంగా 9 రోజులు అమ్మవారికి పూజలు చేసిన ఉద్యోగులు నిమజ్జనాన్ని పూర్తిచేశారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి చెట్టును ప్రతిష్ఠించగా, జీఎం బి సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి ఆర్కే6గనిలో పూజలు చేశారు. అనంతరం జమ్మిని భక్తులు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వి సీతారామయ్య, ఆర్కే5, 6గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్కే బాజీసైదా, టీబీజీకేఎస్ రాష్ట్రకార్యదర్శి కె సురేందర్‌రెడ్డి, గనిమేనేజర్ తిరుపతి, రక్షణాధికారి శ్రీనివాస్, సంక్షేమాధికారి సురేందర్, పిట్ కార్యదర్శి సంగం సదానందం, తదితరులు పాల్గొన్నారు.